క్లుప్తంగా

ఆలయ కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామంలోని శ్రీ రాజగోపాలస్వామి దేవాలయ నూతన కమిటీని మంగళవారం సర్పంచ్ దొడ్డి అలివేలు, ఎంపీటీసీ యాదగిరి, ఉపసర్పంచ్ సాయిరాం, మాజీ సర్పంచ్ బండి కృష్ణ, నోముల మాధవరెడ్డి, గరిసె జంగయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సుర్వి జగన్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా భీమగోని రాజారాం, నల్ల నర్సింగ్‌రావు, ప్రధానకార్యదర్శిగా గరిసె వెంకటేశ్, సహాయ కార్యదర్శులుగా పెద్దిరెడ్డి వినోద్, పోచయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జంగారెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా శెట్టి మల్లేశ్, ఎర్ర మహేందర్, గౌరవ సభ్యులుగా శంకరయ్య, వారాల యాదిరెడ్డి, ఎల్లయ్య, భిక్కు, మహిపాల్, శ్రీనివాసు, వాసు, అశోక్, పబ్బు యాదయ్య, నారాయణ, రసూల్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పెద్దిరెడ్డి యాదగిరి, ఎదునోజు రాము, పానుగంటి లింగస్వామి, పబ్బు యాదయ్య, నర్సింహ, శ్రీశైలం పాల్గొన్నారు.

రూ.50వేల విరాళం అందజేత

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి మంగళవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ రూ. 50వేల విరాళాన్ని సర్పంచ్ జన్నాయికోడె నగేష్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, ఎంపీటీసీ కవిత, ఉప సర్పంచ్ నవ్య పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

చౌటుప్పల్ : మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామంలోని ప్రాథమిక, జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు పావని, వైద్యుడు శశిధర్, దివీస్ ప్రతినిధులు వెంకటేశ్వర్లు, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కుంట్లగూడెంలో పశు వైద్యశిబిరం

మండల పరిధిలోని కుంట్లగూడెం గ్రామంలో మంగళవారం దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు. సర్పంచ్ మిర్యాల పారిజాతగోపాల్ శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి పృథ్వీరాజ్, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరణ

బీబీనగర్: మండలంలోని గూడూరు గ్రామంలో నిర్వహించనున్న శ్రీ ఉమామహేశ్వర ప్రసన్న ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు వెంకటేష్, దయాకర్‌రెడ్డి, శ్రీనివాస్, బాలప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరులో బీజేపీ జెండా ఎగరడం ఖాయం

తుర్కపల్లి: వచ్చే ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని కొండాపూర్ గ్రామంలో బీజేపీ జెండా ఎగరవేశారు. ఈవివిధ పార్టీల నుంచి బీజేపీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, హరిశంకర్‌గౌడ్, మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సైదులు, పురుషోత్తమ్‌రెడ్డి, నర్సింహా యాదవ్, ఆంజనేయులు, శ్రీని వాస్, స్వరూప, శేఖర్‌యాదవ్, సర్పంచ్‌లు వనితశ్రీనివాస్, వెంకటేశం, భాస్కర్‌నాయక్, లచ్చయ్య, కృష్ణ, అ నిల్, రామచంద్రం, శేఖర్, నర్సింహ, భాస్కర్, భిక్షపతి, లక్ష్మయ్య, రామనాయక్ పాల్గొన్నారు.

డ్రెయినేజీ మరమ్మతులు చేపట్టాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని బొమ్మయిపల్లిలో డ్రెయినేజీ మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ డీఈకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ కార్యదర్శి మాయ కృష్ణ, ఎల్లయ్య, వల్దను అంజయ్య, బండి రవి, చింతల శివ, పర్వతం బాలకృష్ణ పాల్గొన్నారు.

దొంగతనాలపై నిఘా పెంచాలని వినతి

భువనగిరి : వరంగల్–హైదరాబాద్ రహదారి మార్గంలో జరుగుతున్న డీజిల్ దొంగతనాలపై నిఘా పెంచాలని కోరుతూ కోరుతూ లారీ ఓనర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం డీసీపీ రాజేష్‌చంద్రకు వినతి ప త్రం అందజేశారు. డీసీపీని కలిసిన వారిలో అ సోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాదయ్య, లింగన్న, యాదగిరి, లింగస్వామి పాల్గొన్నారు.

ప్రయాణికులకు మెరుగైన సేవలందిస్తాం

చౌటుప్పల్ : ప్రయాణికులకు మెరుగైన సేవలందిస్తామని నార్కట్‌పల్లి డిపో మేనేజర్ ఎం .వెంకటమ్మ అన్నారు. పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్‌స్టేషన్‌ను మంగళవారం ఆమె సందర్శించారు. దుకాణాలు, స్టాళ్లు, టాయిలెట్‌లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయనవెంట కంట్రోలర్ రామచంద్రం ఆసిన్ అలీ, రసూల్, యాదయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో అరకొర వసతులు

- మండలంలో 52 అంగన్‌వాడీ కేంద్రాలు
- 10 కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలు
- పక్కా భవనాలు లేక ఇబ్బందులు



కమ్యూనిటీ హాల్‌లో కొనసాగుతున్న ఖాజీపేట్ అంగన్‌వాడీ కేంద్రం



పాత పాఠశాల భవనంలో కొనసాగుతున్న కాండ్లకుంట తండా అంగన్‌వాడీ కేంద్రం

బొమ్మలరామారం : ఇరుకు గదులు.. ఆట స్థలాలు కరువు.. ఇటువంటి అసౌకర్యాల నడుమ మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ కొనసాగుతోంది. సొంత భవనాలు లేకపోవడంతో అద్దె గదులు, కమ్యూనిటీ హాళ్లు, పాఠశాలల ఆవరణలో అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. ఇరుకుగా, అరకొర వసతులున్న భవనాల్లో చిన్నా రులను ఆడించాలన్నా, వారికి భోజనం పెట్టాలన్నా, చదువు చెప్పాలన్నా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సరైన వసతులు లేకపోవడంతో చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, అంగన్‌వాడీ సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు.

10 కేంద్రాలకే సొంత భవనాలు

మండలంలో మొత్తం 52 అంగన్ వాడీ కేంద్రాలుండగా వీటిలో 2 మినీ అంగన్‌వాడీలు కేంద్రాలున్నాయి. ప్రస్తుతం 10 కేంద్రాలకు మాత్రమే స్వంత భవనాలు ఉండగా మిగిలిన వాటిలో 36 కేంద్రాలు ఆయా గ్రామాల పాఠశాలల ఆవరణ, కమ్యూనిటి హాల్, 6 అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె గదుల్లో నిర్వహిస్తున్నారు. అద్దె గదుల్లో, పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న కేంద్రాలకు సరైన మరుగుదొడ్లు, నీటి వసతి లేక ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని కేంద్రాలలో చిన్న గదిలో చిన్నారులకు విద్యా బోధన, వంటశాల, భోజన వసతి ఏర్పాటు చేస్తున్నారు. చిన్నారులకు సరైన ఆటస్థలం లేక ఆరుబయట మట్టిలో ఆడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

పక్కా భవనాలు నిర్మించాలి



పక్కా భవనాలు లేని అంగన్‌వాడీ కేంద్రాలకు స్థలం కేటాయించి పక్కా భవనాలు నిర్మించాలి. అరకొర వసతులతో ఉన్న అంగన్ వాడీ కేంద్రాలకు వెళ్లి గర్భిణులు, బాలింతలు ఇబ్బందులు పడుతున్నారు. పక్కా భవనం మరుగు దొడ్ల, ఆట స్థలం ఉండేవిధంగా భవనాలను నిర్మించాలని కోరుతున్నాం.

– దానవత్ సునీత, కాండ్లకుంట తండా

ఫైలాన్ పార్కును సుందరంగా తీర్చిదిద్దాలి



మిషన్ భగీరథ డిజైన్ బోర్డు ఏర్పాటుపై సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని మిషన్ భగీరథ ఫైలాన్ పార్కును సుందరంగా తీర్చిదిద్దాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. రూ.60లక్షల పట్టణ ప్రగతి నిధులతో చేపట్టిన పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. పార్కు ప్రాంగణాన్ని కలియదిరిగి తుది దశలో ఉన్న చిల్డ్రన్స్ పార్కు, ఫౌంటేన్, ఓపెన్ జిమ్, గార్డెనింగ్, పెయింటింగ్, వివిధ రకాల జంతువులు, ఫలాల ఆకృతులను చూశారు. ఇందుకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, ఈఈ విశ్వేశ్వర్, కాంట్రాక్టర్ మహిపాల్‌రెడ్డి, ఉన్నారు.

మంచి ర్యాంకు వచ్చేలా కృషిచేయాలి

భువనగిరిటౌన్ : స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మంచి ర్యాంకు వచ్చేలా అధికారులు కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్‌తివారీ సూచించారు. మంగళవారం ఆయన తన చాంబర్లో మున్సిపల్ కమిషనర్లతో సమావేశమై స్వచ్ఛ సర్వేక్షణ్ పనులను సమీక్షించారు. ఓడీఎఫ్ పనులకు సంబంధించి అన్ని డాక్యుమెంట్లు, చివరి అప్‌లోడ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంటింటికీ 100 శాతం చెత్త సేకరించాలన్నారు. సమావేశంలో భువనగిరి మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి ఉన్నారు.

నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలి

రామన్నపేట : వ్యవసాయానికి ఉదయం సమయంలోనే నిరంతరాయంగా 12గంటల విద్యుత్ ఇవ్వాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం రైతుసంఘం ఆధ్వర్యంలో స్థానిక ట్రాన్స్‌కో ఏఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఏఈకి వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో సీపీఎం మండలకార్యదర్శి వెంకటేశం, విజయభాస్కర్, ఎంపీటీసీ బడుగు రమేష్, రాంరెడ్డి, అంజయ్య, శ్రీనివాస్, వెంకన్న, ప్రభాకర్, జలేందర్, బ్రహ్మయ్య, కాటమయ్య, రాజమల్లు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు : ప్రభుత్వ విప్

ఆత్మకూరు(ఎం): ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఉప్పలపహడ్‌లో రూ.2.26కోట్లతో నిర్మించిన 45 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో గ్రామంలోని దళితులకు మూడెకరాల చొప్పున భూ పంపిణీ చేశామని తెలిపారు. సర్పంచ్ ఆకుల సరితాముత్యం గౌడ్ అధ్యక్షతన వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, ఎంపీటీసీ మిర్యాల వెంకటేశ్వర్లు, తహసీల్దార్ ఎం. జయమ్మ, ఎంపీడీఓ బండారు యాదగిరి, ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి, ఆర్అండ్‌బీ ఈఈ శంకరయ్య, డీఓ షహనాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కరుణాకర్, ఏఈ నాగసాయి, మాజీ వైస్ ఎంపీపీ ఏనుగు దయాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఏనుగు రాంరెడ్డి, ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.



డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదని..

గ్రామానికి చెందిన కొడిమాల శ్యామ్‌సుందర్ గౌడ్ అనారోగ్యంతో పది సంవత్సరాల క్రితం మృతి చెందాడు. ఆ కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వకపోవడంతో కుటుంబ సభ్యులు మంగళవారం జరిగిన డబుల్‌బెడ్ రూమ్ పంపిణీ కార్యక్రమ వేదిక వద్ద నిరసన తెలిపారు. తన భర్త ఉద్యమ కాలంలో క్రియా శీలకంగా పని చేశారని, తన భర్త మృతితో గూడు లేని వారమయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు సంఘీభావంగా గ్రామానికి చెందిన ఆకుల బాలరాజు రక్షిత మంచినీటి ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపారు. ఇందుకు ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి స్పందిస్తూ పంపిణీ చేయకుండా మిగిలిన రెండు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఒకటి కొడిమ్యాల శ్యామ్‌సుందర్ గౌడ్ కుటుంబానికి ఇవ్వాలని అధికారులను ఆదేశించడంతో సమస్య పరిష్కారమైంది.

అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు

ఆలేరురూరల్ : అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేస్తున్నామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొలనుపాక గ్రామంలో మంగళవారం డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయాన్ని జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డితో ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ డబుల్ బెడ్రూం సంబంధించి వచ్చిన దరఖాస్తులను క్షుణంగా తనిఖీ చేసి ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి కేంద్రం అడుగడుగునా అడ్డు తగులుతున్న సీఎం కేసీఆర్ మాత్రం వెనకడుగు వేయకుండా అన్ని రకాల సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీపీ అశోక్, ఎంపీటీసీ సొంట కవిత, సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్, శ్రీనివాస్, స్వామి, మామిడాల అంజయ్య, కొండల్, మల్లేషం, సిద్దులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న వీరయ్య

చౌటుప్పల్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీరయ్య అన్నారు. మంగళవారం సీఐటీయూ జిల్లా ఆఫీస్ బేరర్‌ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 12 నుంచి 28వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 14న అంగన్‌వాడీ కార్మికుల సమస్యలపై, 16న ఆశ వర్కర్‌ల సమస్యలపైన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని ఎస్.లింగోటం గ్రామంలోని ప్రతిష్ట కంపెనీ కార్మికులకు కార్మిక శాఖా మంత్రి మల్లారెడ్డి మునుగోడు ఉప ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కల్లూరి మల్లేశం, కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దోనూరి నర్సిరెడ్డి, పాష, రమాకుమారి, సోములు, భాగ్య, కృష్ణ, సురేందర్, ఈశ్వర్ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

అభివృద్ధి పనులపై సమీక్ష

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మంగళవారం చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అధ్యక్షతన సమీక్ష సమావేశంల నిర్వహించారు. పనులను వేగవంతం చేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. సమావేశంలో కమిషనర్ భాస్కర్‌రెడ్డి, ఈఈ సత్యనారాయణ, డీఈలు మనోరమ, విశ్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ సభ్యత్వ నమోదు

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో మంగళవారం డీవైఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం, సహాయ కార్యదర్శిగా ఖయ్యూం, మున్సిపల్ అధ్యక్షుడిగా దేపరాజు, శంకర్, విఘ్నేష్, ప్రకాష్ పాల్గొన్నారు.

చెక్కు అందజేత

వలిగొండ : మండలంలోని గోకారం గ్రామానికి చెందిన వాసం రాణికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 33వేల చెక్కును మంగళవారం బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో జమల్పూర్, నర్సోజి, కందారపు సురేష్, కాశమల్ల శేఖర్, శ్రీకాంత్, రమేష్, బాలకృష్ణ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

మోటకొండూర్: మండలంలోని దిలావర్‌పూర్ గ్రామం వద్ద మంగళవారం ఎస్సై మధుసూదన్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనానికి సంబంధించి ఎలాంటి పత్రాలు లేకపోయినా చర్య తీసుకుంటామన్నారు. తనిఖీలో కానిస్టేబుల్‌లు జాన్ రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరి : మండలంలోని చీమలకొండూరు గ్రామానికి చెందిన మంగ పర్వతాలు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మంగళవారం మృతుడి కుటుంబ సభ్యులను డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పరామర్శించి రూ. 50 వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

అడ్డగూడూరు : మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన ఆరాధ్య ఫౌండేషన్ సభ్యుడు సంద చింటును మంగళవారం ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ పరామర్శించి రూ. 3వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన తొంట నీలమ్మ కుటుంబానికి మాతృదేవోభవ–పితృ దేవోభవ సంస్థ సభ్యులు మంగళవారం 50 కిలోల బియ్యం, కూరగాయలు, నడవడానికి స్టాండు, డ్రెస్సింగ్ మెడిసిన్ అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కురుమేటి నవీన్, ప్రతినిధులు పరమేష్, బాబురావు, సాయికిరణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల పరిశీలన

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మాసాయిపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జగదీష్, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈఈ సుప్రియ, కార్యదర్శి కవిత పాల్గొన్నారు.

వంటగ్యాస్ వినియోగంపై అవగాహన

రాజాపేట : మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి కళాశాల విద్యార్థులకు మంగళవారం వంట గ్యాస్ వినియోగంపై స్థానిక శ్రీసాయి సుజిత ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సోమసాని సురేందర్, గ్యాస్ ఏజెన్సీ ప్రొప్రైటర్ హరిత అశోక్, మేనేజర్ భాస్కర్, అధ్యాపకులు గుర్రం పాండు, శ్రీను, కృష్ణ, రవి, రాజు, అనీల్, శ్రావణ్, లావణ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పౌరహక్కుల దినోత్సవం

మోత్కూరు : మండలంలోని అనాజీపురం గ్రామంలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. తహసీల్దార్ షేక్ అహ్మద్ అధ్యక్షత జరిగిన సమావేశంలో సర్పంచ్ ఉప్పల లక్ష్మియాదయ్య, ఎంపీడీఓ మనోహర్‌రెడ్డి, యాద్రాది భువనగిరి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్, ఆర్ఐ శ్రీనివాస్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

వలిగొండ : ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో విష్ణు, ఉపేందర్, జేశ్వాత్, వంశీ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పెండింగ్ స్కాలర్ షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె శివకుమార్ డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో మంగళవారం ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనివాస్, శ్రావణ్, వంశీకృష్ణ, అంబేద్కర్, శివ, గోకుల్ పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

మోత్కూరు : మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఎర్రవెల్లి మల్లమ్మ, లెంకల సుజాత, డాక్టర్ ఎం.హేమంత్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని జియాపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమార్, ఉపసర్పంచ్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని రాంలింగంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం సర్పంచ్ రమావత్ రాములునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాదగిరి, ఉపసర్పంచ్ మండల నర్సింహ, మండల వైద్యాధికారి యాదగిరి, ఎంఎ కపిల, అరుంధతి, వైద్యసిబ్బంది గోపాల్, గీత, భాగ్యలక్ష్మీ, అర్చన పాల్గొన్నారు.



మోత్కూరు : కంటి పరీక్షలు చేయించుకుంటున్న మున్సిప్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి

తుర్కపల్లి : కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్, సర్పంచ్ డొంకైన మల్లేష్, సుధీర్ రెడ్డి , ఉపసర్పంచ్ పద్మా దేవేందర్, రాజయ్య ముత్యాలు, మాజీ సర్పంచులు వెంకటేశం, ధర్మారం యాదయ్య , జహంగీర్, సింగం సరస్వతి, గోనె గణేష్ ,బోసు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



తుర్కపల్లి : కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ భూక్యా సుశీలరవీందర్ నాయక్

'నేతన్న' విగ్రహ ఏర్పాటుపై వివాదం

- అనుమతులు లేకుండా రోడ్డు తవ్వారని పోలీసులకు ఫిర్యాదు చేసిన ఆర్అండ్‌బీ అధికారులు
- నిలిచిన విగ్రహ ఏర్పాటు పనులు

భూదాన్‌పోచంపల్లి : పర్యాటక కేంద్రమైన పోచంపల్లిలో నేతన్న విగ్రహ ఏర్పాటు వివాదాలకు దారితీస్తోంది. ఇటీవల పద్మశాలీ మహాజన సంఘం ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్ సమీపంలో ఆర్అండ్‌బీ మెయిన్ రోడ్డులో విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. రోడ్డు మధ్యలో పెద్ద గుంతలు తీసి దిమ్మె పనులు ప్రారంభించారు. మెయిన్‌రోడ్డు మధ్యలో విగ్రహం పెడితే వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగడమే కాకుండా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రజల తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలపై స్పందించిన ఆర్అండ్‌బీ అధికారులు అనుమతి లేకుండా రోడ్డును తవ్విన వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నేతన్న విగ్రహ పనులకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇదిలా ఉంటే ఇటీవల నేతాజీ విగ్రహం ఏర్పాటుకు మున్సిపల్ అధికారులు అనేక ఆటంకాలు సృష్టించారని నిర్వాహకులు బహిరంగా విమర్శలు చేశారు. కాగా గతంలో మెయిన్‌రోడ్డులో ఛత్రపతి శివాజీ, బాబు జగ్జీవన్‌రామ్, జ్యోతిరావుపూలే, తెలంగాణ తల్లి విగ్రహాల ఏర్పాటుకు అనధికారికంగా భూమి పూజ చేశారు.



రోడ్డు మధ్యలో విగ్రహ ఏర్పాటుకు నిర్మిస్తున్న దిమ్మె

రోడ్డు మధ్యలో నేతన్న విగ్రహం ఏర్పాటు చేయెుద్దు

మున్సిపల్ పరిధిలోని మెయిన్ రోడ్డు మధ్యలో నేతన్న విగ్రహం ఏర్పాటు చేయెుద్దని నేతాజీ యువజన సంఘం ప్రధానకార్యదర్శి గునిగంటి రమేశ్ గౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రోడ్డు మధ్యన రోడ్డు మధ్యన విగ్రహ ఏర్పాటుకు అధికారులు అనుమతి ఇవ్వొద్దని, డివైడర్ మధ్యన ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆయన వెంట బొడిగె లింగం, శెట్టి శ్రీనివాస్, కీర్తి సంజీవ, శ్రీను, జయసూర్య ఉన్నారు.

విద్యార్థుల్లో ఆంగ్లంపై ఉన్న భయాన్ని తొలగించాలి

భువనగిరి : విద్యార్థుల్లో ఆంగ్లంపై ఉన్న తొలగించాలని మండల విద్యాధికారి నాగవర్ధన్‌రెడ్డి అన్నారు. ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం భువనగిరి పట్టణంలోని బీచ్‌మోహల్లా ప్రభుత్వ పాఠశాలలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జిల్లా స్థాయి సెక్టిల్ విజార్డ్, స్టోరీ టెలింగ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో 68మంది విద్యార్థులు పాల్గొనగా 4గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులకు మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. కృష్ణారెడ్డి, అశోక్‌రెడ్డి, సైదులు, కృష్ణ, స్వామి, గీతా,వసతి, జయంత, భాస్కర్‌రెడ్డి, సీనారెడ్డి, వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి ప్రతిష్ఠాపనోత్సవాలు



మల్లికార్జునస్వామి దేవాలయం

రామన్నపేట : మండలంలోని సిరి పురం గ్రామంలోని శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి దేవాలయంలో నేటినుంచి 3వ తేదీ వరకు విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలకు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్, యాదగిరిగుట్ట దేవస్థానం మాజీ ధర్మకర్త ఏళ్ల నాగమణి బుచ్చిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, అగ్ని ప్రతిష్ఠాపన, రాత్రి శివసాయి నాట్యకళామండలి బొల్లారం వారిచే సత్యహరిచ్చంద్ర నాటకం, గురువారం చతురస్థాన అర్చనలు, 108 ద్రవ్యములచే ఆదివాసాలు, నవగ్రహ మండపారాధన, శుక్రవారం శ్రీ విశాఖ శారదా పీఠాధిపతులు శ్రీ స్వరూపనందేంద్ర సరస్వతీ స్వామి కరకలములచే శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జునస్వామి, గణపతి, సుబ్రమణ్యస్వామి, ఆంజనేయస్వామి, ధ్వజస్తంభ, నవగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం, కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మూడు రోజులు భక్తులకు అన్నదానం చేయనున్నట్లు తెలిపారు.

నేటినుంచి లింగబస్వేశ్వర ఆలయ ఉత్సవాలు

బీబీనగర్: మండలంలోని పడమటిసోమారం గ్రామంలోని శ్రీలింగబస్వేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని ఆంజనేయ స్వామి స్వామి విగ్రహ ప్రతిష్ఠ , లింగబస్వేశ్వర ఆలయ విమాన గోపురం శిఖర ప్రతిష్ఠాపన ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆయల చైర్మన్ వాకిటి బస్వారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

వలిగొండ : మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1972 – 73బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రేగు మల్లయ్య, గంగాధరి రాములు, శంకర్ రెడ్డి, ఈశ్వరయ్య, పార్థసారధి, చెన్నారెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం రథాంగ హోమం, దిష్టికుంభం నిర్వహించారు. అనంతరం సీత వంశస్తులఆధ్వర్యంలో పూలతో ప్రత్యేకంగా అలంకరించిన రథంలో స్వామివారిని ప్రతిష్ఠించి డప్పువాయిద్యాలు, మహిళల కోలాటాల మధ్య పురవీధుల గుండా ఊరేగించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, పాటి సుధాకర్‌రెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, కర్నాటి రవి, గుండు మధు, మల్లారెడ్డి, అఖిలబలరాం, దేవరాయ కుమార్, సీత వారి వంశస్తులు సీత సత్యనారాయణ, అంజనేయులు, దామోదర్, సీత వెంకటేశం, భాస్కర్, లక్ష్మణ్, పాండు, శ్రవన్, కృష్ణ, సుధాకర్, దేవాలయ కమిటీ చైర్మన్ బడుగు చండీకేశ్వర్, భోగ చంద్రశేఖర్, బాలరాజు, రాజారమేశ్, భారత బా లరత్నం, రమేశ్, యాదగిరి, కృష్ణ, సిద్దిరాములు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

బొమ్మలరామారం : మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం స్వస్తివాచనం, అఖండ దీపారాధన, ధ్వజారోహణం నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కట్టా సాయి రెడ్డి, ఆలయ అర్చకులు నేరేళ్లపల్లి లక్ష్మయ్య శర్మ,శ్రీనివాస్ శర్మ, హరిబాబు శర్మ పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

తుర్కపల్లి : మండలంలోని మాధాపూర్ గ్రామంలో మల్లన్న స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు మంగళవారం కొనసాగాయి. ఈ వేడుకల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలిగా సుగుణ

యాదగిరిగుట్ట రూరల్: కాంగ్రెస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలిగా కన్నాయి సుగుణ నియామకమయ్యారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అలివేల, చంద్రకళ, బుజ్జి, పాండు, బిక్షపతి, క్రాంతి కుమార్, రాజు, శిఖ, శ్రీను పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మించాలని ధర్నా

గుండాల : గుండాల–నూనెగూడెం గ్రామాల మధ్య ఉన్న బిక్కేరు వాగుపై బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఇరు గ్రామాల ప్రజలు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుందన్నారు. అనంతరం బ్రిడ్జి నిర్మాణం పనులకు నిధులు కేటాయించాలని కో రుతూ ఎంపీపీ తాండ్ర అమరావతికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాజు, వివాకర్‌రెడ్డి, నర్సిరెడ్డి, భీష్మాచారి, ఎల్లయ్య, పరశురాములు, లక్ష్మారెడ్డి, పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధిపై అవగాహన

మోటకొండూర్: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు మోసెస్ మంగళవారం కుష్ఠు వ్యాధిపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రఘురాంరెడ్డి, సందీప్, యాకయ్య, సత్యనారాయణ, అంజయ్య, ధనమ్మ పాల్గొన్నారు.